క్లుప్తంగా

విద్యార్థులకు నగదు పురస్కారాలు



ఉరవకొండలో నగదు పురస్కారాలు అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ సెంట్రల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2024–25 పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు శుక్రవారం అందించారు. కళ్యాణదుర్గం మాజీ శాసన సభ్యులు, రచయిత దివగంత హిందీ నరసప్ప జ్ఞాపకార్థం వారి కుమార్తె సాకే సుమిత్రదేవి బాయి నగదు పురస్కారాలు అందించారు. పూజకు రూ.3వేలు, జయశ్రీకు 2వేలు, సాయిచైత్రకు రూ.1000, ధనుష్‌కు రూ.2వేలు అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా యల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట



యల్లమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న జెడ్పీటీసీ కుమ్మతి మమత, త్రిలోక్‌రెడ్డి దంపతులు

బెళుగుప్ప: మండల పరిధిలోని రామసాగరం గ్రామానికి సమీపంలో యల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా జరిగింది. దాతల సహకారంతో ఆలయం నిర్మించి, అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. జెడ్పీటీసీ కుమ్మతి మమత, త్రిలోకొరెడ్డి దంపతులు ప్రతిష్టా పూజల్లో పాల్గొన్నారు.

వాహనాల విస్తృత తనిఖీ

రాయదుర్గంటౌన్: పట్టణంలోని పాత బస్టాండ్ ఏరియా, కణేకల్లు రోడ్డులో శుక్రవారం సాయంత్రం సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్సులు, భద్రతా ప్రమాణాలు, ఓవర్ లోడ్, హెల్మెట్ వినియోగం, ఇతరాత్ర వాహన సర్టిఫికెట్లను పరిశీలించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న దాదాపు 30 మందికి పైగా అపరాధ రుసుం విధించినట్లు సీఐ తెలిపారు.

సర్పంచు మోనాలిసాకు వెల్లువలా అభినందనలు



తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచు మోనాలిసాను సత్కరిస్తున్న అధికారులు

వజ్రకరూరు: మేజర్ పంచాయతీ సర్పంచు మోనాలిసా దేశంలో జూలై నెలలో సర్పంచులకు ఆన్‌లైన్‌లో నిర్వహించిన 'సర్పంచు సంవాద్' పోటీల్లో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఒకటిన్నర నిమిషం నిడివిగల వీడియో ద్వారా పిల్లల బాగోగులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందుకుగాను చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయత్ అనే అంశంలో ప్రతిభ కనబరిచి రూ.35 వేలు నగదు బహుమతికి ఎంపికయ్యారు. తహసీల్దార్ నరేష్‌కుమార్,అధికారులు, ప్రభుత్వాస్పత్రి, పాఠశాలల్లో సర్పంచును సన్మానించారు. కార్యక్రమంలో ఛాబాల సర్పంచు మల్లెల జగదీష్, సామాజిక కార్యకర్త బెంజిమెన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణస్వామి వ్రతంలో మెట్టు



పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

కణేకల్లు: మండలంలోని కణేకల్లు క్రాస్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు వైపీనాగిరెడ్డి స్వగృహంలో శుక్రవారం జరిగిన సత్యనారాయణస్వామి వ్రతం పూజలో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. వైపీ నాగిరెడ్డి, వై.నాగరత్నమ్మ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉషారాణి, జిల్లా కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి ఉపాధ్యక్షుడు మారెంపల్లి మారెన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు హళ్లి నాగరాజు, ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, వేమన, యంగ్రకాయల వన్నూరప్ప, పాటిల్ గోవర్ధన్‌రెడ్డి, కెంగుట రామిరెడ్డి, మురిడి మురళి, ప్రకాష్‌చౌదరి, కృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న తలారి రంగయ్య, పార్టీ నేతలు



రాయదుర్గం: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

ఎందరో త్యాగ ఫలమే స్వాతంత్య్రం



బెళుగుప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న డీవైఈఓ మల్లారెడ్డి, ఎస్‌ఐ శివ



ఉరవకొండ కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న న్యాయమూర్తి దుర్గా కళ్యాణి



కణేకల్లులో జాతీయజెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ బ్రహ్మయ్య, అధికారులు



బెళుగుప్ప తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం /కళ్యాణదుర్గం / ఉరవకొండ సాక్షి బృందం : రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.

రాయదుర్గం: ఎందరో త్యాగధనుల ఫలమే భారత స్వాతంత్య్రమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకొని రాయదుర్గంలోని తన నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, జెడ్పీటీసీ మల్లికార్జున, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, జిల్లా కన్వీనర్ కూన నాగప్ప, ఎంపీపీ విద్యావతి, వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, మండల కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి మాధవరెడ్డి, కోఆప్షన్ దిలవర్‌బాషా, శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షురాలు శారద, వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో కలసి జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, గౌని లావణ్య, అరవ రేఖ, చన్నవీరప్ప, శివపుత్ర, వార్డు ఇన్‌చార్జులు అరవ శివప్ప, గౌని శ్రీరామిరెడ్డి, దివాకర్, గోల్డ్ ఇస్మాయిల్, బహీర్, నిజాముద్దీన్, కోఆప్షన్ నజీర్, కేబీ శ్రీనివాసులు, కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షుడు అరవింద్ బాబు, పైతోట రఘు పాల్గొన్నారు.

డి హీరేహాళ్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎం. పవిత్ర, జెడ్పీటీసీ హసీనాబాను, అధికారులతో కలిసి జెండా ఎగురవేశారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో 79వ సాంతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, యువజన విభాగం రాష్ట్ర నేత రామాంజనేయులు, మండల కన్వీనర్లు గోళ్ల సూరి, హనుమంతురాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు పరమేశ్వరప్ప, లక్ష్మన్న, కోఆప్షన్ మెంబర్ ఆబ్జల్, నాయకులు చరణ్, బోరంపల్లి రామిరెడ్డి, కిరిటీ, పాతలింగ, మల్లి, పాండు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జెడ్పీటీసీ బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ, వైస్ ఎంపీపీ కాంతమ్మ, అంజి, సర్పంచు చంద్రనాయక్, అధికారులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పట్టణం, మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలలు, స్థానిక జామియా అన్వారుల్ ఉలుమ్, జామియా మహమ్మదీయ అరబిక్ కళాశాల్లో వేడుకలు జరిగాయి. పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జ్ జడ్జి (కళ్యాణదుర్గం) కె.భాను జెండా ఎగువేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేంద్రరెడ్డి, కౌన్సిలర్లు, అధికారులు హాజరయ్యారు. అర్బన్ సీఐ జయనాయక్, తహసీల్దార్ తహసీల్దార్ నాగరాజు, ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారి మెర్సీ జ్ఞానసుధ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయభాస్కర్, కేజీబీవీలో ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి జెండా ఎగురవేశారు. సూర్య సేవా సమితి సభ్యుడు డీకే మంజునాథ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

శెట్టూరు: శెట్టూరు తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీపీ సోమనాథరెడ్డి, జెడ్పీటీసీ మంజునాథ జెండా ఎగరవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, కేజీబీవీ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రఘురాంరావు, డీటీ అనిల్‌కుమార్ రెడ్డి, ఎంఈఓ శ్రీధర్, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, సర్పంచ్ కుమార్, హెచ్‌ఎం ఫిరోజ్‌ఖాన్, ఎస్‌ఓ లలిత, ఏఓ వాసికరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కమలమ్మ, ఎంఈఓ కార్యలయంలో ఎంఈఓ తిప్పేస్వామి జెండా ఎగురవేశారు.

వాడవాడలా రెప రెపలాడిన మువ్వెన్నల జెండా

ఉరవకొండ : నియోజకవర్గ వ్యాప్తంగా వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేశారు. ఉరవకొండ కోర్టు ప్రాంగంలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాకళ్యాణి, డీటీ బోగన్నగౌడ్, సర్పంచు లలితమ్మ, ఎంపీడీఓ రవిప్రసాద్, సీఐ మహానంది తదితరులు జెండా ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, రూరల్, మండల కన్వీనర్లు ఎర్రిస్వామిరెడ్డి, ఓబన్న, నాయకులు వడ్డే ఆంజనేయులు, కమ్మటి రామాంజి, సతీష్, మైనార్టీ నాయకులు బెలగల్ షమ్ము, చిన్నబీమా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. తహసీల్దార్ మునివేలు, ఎంపీపీ పద్మ, ఎంపీడీఓ విజయభాస్కర్, ఎస్‌ఐ నబీరసూల్, ఎంఈఓ మల్లికార్జున, విద్యుత్ ఏఈ లక్ష్మిరెడ్డి, ఏవో సాయికుమార్ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించి,బహుమతులు అందించారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సుమతి, పీహెచ్‌సీలో డాక్టర్ రాజేష్‌కుమార్, ఎస్‌ఐ నరేంద్రకుమార్ జెండా ఎగురవేశారు.

- గుమ్మఘట్టలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రజాక్ వలి,ఎస్‌ఐ ఈశ్వరయ్య, ఎంపీపీ భారతి తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లు, మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీపీ వంద్రయ్య, జెడ్పీటీసీ పద్మావతి, వైస్ ఎంపీపీ లీలావతి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళి, సీఐ వెంకటరమణ, ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో సీఐ ఉమబాయి, ఎస్‌ఐ నాగమధు, ట్రైనీ ఎస్‌ఐ నారాయణరెడ్డి జెండా ఎగురవేశారు. హెచ్చెల్సీ సబ్ డివిజన్ కార్యాలయంలో డీఈఈ దివాకర్‌రెడ్డి జెండా ఎగురవేశారు.

- బెళుగుప్ప: మండలంలోని వాడవాడలా స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ , ఎంపీడీఓ కార్యాలయాల వద్ద తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీపీ పెద్దన్న, డీవైఈఓ మల్లారెడ్డి, కేజీబీవీ ఎస్‌ఓ నాగరత్న, ఎంఈఓ–2 హరికృష్ణ, సర్పంచులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల్లో హెచ్‌ఎం వెంకటప్రసాద్‌తో కలసి ఎస్‌ఎంసీ చైర్మన్ రుద్రయ్య, సిబ్బంది, ఉద్యోగులు జెండా ఎగురవేశారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో అలరించారు.

కూడేరు: మండల వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, పోలీస్ స్టేషన్, పీహెచ్‌సీ, ఇతర కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.

కుందుర్పి: ఇటీవల చెన్నై సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడిని పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న వలసమూర్తి కుటుంబాన్ని మాజీ ఎంపీ తలారి రంగయ్య,రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి తదితరులు శుక్రవారం పరామర్శించారు. మాయదార్లపల్లికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొమ్మయ్య, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి, మండలపల్లి భీమప్ప, వివిధ విభాగాల నాయకులు తిప్పేస్వామి, మాజీ డీలర్ ఈరన్న, తిప్పేస్వామి, ఈ.రాము, నాగలక్ష్మి, మరిస్వామి మాజీ ఉప సర్పంచ్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ఎగరని మువ్వన్నెల జెండా



కళ్యాణదుర్గం రూరల్: దేశవ్యాప్తంగా ఆగస్టు 15న వేడుకలు నిర్వహించారు. అయితే కంబదూరు మండలం కురాకులపల్లి సచివాలయం వద్ద ఉద్యోగులు వేడుకలు నిర్వహించలేదు. కార్యాలయంలో ఐదుగురు ఉద్యోగులున్నా కనీసం జెండా ఎగురవేయలేదని ప్రజలు చర్చించుకున్నారు.



రాయదుర్గంలో జెండావందన దృశ్యం



కూడేరులో వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ నారాయణరెడ్డి



రాయదుర్గం: సిబ్బందిని సన్మానిస్తున్న సీఐ జయానాయక్



రాయదుర్గం: మదరసాలో స్వాతంత్య్ర వేడుకలు



డి హీరేహాళ్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



విడపనకల్లులో జెండా ఎగురవేస్తున్న దృశ్యం



శెట్టూరుఎంపీడీఓ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ సోమనాథరెడ్డి, జెడ్పీటీసీ మంజునాథ



ఉరవకొండ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగరేస్తున్న నాయకులు



బ్రహ్మసముద్రం ఎంపీడీఓ కార్యాలయం వద్ద వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రభావతి



బొమ్మనహాళ్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ పద్మ



బొమ్మనహాళ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ గావిస్తున్న తహసీల్దార్ మునివేలు



గుమ్మఘట్ట తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ రజాక్‌వలి



కుందుర్పి తహసీల్దార్ కార్యాలయం ఎదుట జెండా ఎగురవేస్తునతహసీల్దార్ ఓబులేసు



వజ్రకరూరు ఆదర్శ పాఠశాలలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం

పార్టీకోసం కష్టపడే వారికి సముచిత స్థానం

- కళ్యాణదుర్గం సమన్వయకర్త రంగయ్య



వలసమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య, నాయకులు

కుందుర్పి: వైఎస్సార్‌సీపీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం లభిస్తుందని, ప్రతి కార్యకర్తా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సమన్వయకర్త తలారి రంగయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రగుంటలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామితో కలిసి ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకొన్న ప్రతి కార్యకర్తకూ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. ఎర్రగుంట కమిటీ అధ్యక్షుడిగా నరసింహులును ఎన్నుకొన్నారు. ఎంపీపీ కమలానాగరాజు, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఉపాధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్ ఈరాము, ఐటీ వింగ్ మరిస్వామి, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, సర్పంచ్ వన్నూర్‌రెడ్డి, ఎస్సీసెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి, మహిళా విభా గం అధ్యక్షురాలు నాగలక్ష్మి, ఐటీ విభాగం మరిస్వా మి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజగోపాల్ ఉన్నారు.

కుందుర్పి: ఇటీవల చెన్నై సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారుడిని పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్న వలసమూర్తి కుటుంబాన్ని మాజీ ఎంపీ తలారి రంగయ్య,రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి తదితరులు శుక్రవారం పరామర్శించారు. మాయదార్లపల్లికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొమ్మయ్య, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పాలాక్షి, మండలపల్లి భీమప్ప, వివిధ విభాగాల నాయకులు తిప్పేస్వామి, మాజీ డీలర్ ఈరన్న, తిప్పేస్వామి, ఈ.రాము, నాగలక్ష్మి, మరిస్వామి మాజీ ఉప సర్పంచ్ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడలు వంచైనా హామీలు అమలు చేయిద్దాం

- విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మెట్టు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: కూటమి ప్రభుత్వం మెడలు వంచైనా సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయిద్దామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు అధ్యక్షతన పట్టణ స్థాయి విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్టుతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివ, జెడ్పీటీసీ మల్లికార్జున హాజరయ్యారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ 'బాబు ష్యూరిటీ– మోసం గ్యారెంటీ' పై ప్రతి గడపలోనూ వివరిద్దామన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకొచ్చిన కూటమి.. రాక్షస పాలన సాగిస్తోందన్నారు. ఇప్పటి దాకా అమల్లోకి తెచ్చిన ఒకటి రెండు పథకాల్లోనూ అనేక కొర్రీలు పెట్టి అర్హులకు అన్యాయం చేశారన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పట్టణ అభివృద్ధికి చేసిన కృషి ఏమిటో చెప్పాలన్నారు. గుక్కెడు నీటి కోసం ప్రజలు తంటాలు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. కూటమి ప్రభుత్వ లోపాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు.

నిర్దాక్షిణ్యం పింఛన్ల తొలగింపు..

పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వృద్ధాప్య, వితంతువు, దివ్యాంగుల పింఛన్ల వెరిఫికేషన్ పేరుతో తొలగించేలా కూటమి నాయకులు కుట్రలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. అన్ని అర్హతలు ఉండి ఒక్క పింఛన్ తొలగించినా, వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. పట్టణంలోని 32 వార్డుల్లోనూ బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళాధ్యక్షురాలు శారద, అధికార ప్రతినిధి మాధవరెడ్డి, మండల కన్వీనర్ రామాంజనేయులు, కౌన్సిలర్లు గౌని లావణ్య, అరవ రేఖ, పొరాళ్ల గోవిందరాజులు, శివపుత్ర, చన్నవీరప్ప, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జులు అరవ శివప్ప, గౌని శ్రీరామిరెడ్డి, దివాకర్, గోల్డ్ ఇస్మాయిల్, బహీర్, నిజాముద్దీన్, వసంత, కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షుడు అరవింద్‌బాబు, పైతోట రఘు, కొలిమి అజ్జప్ప పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు



మంత్రి పయ్యావుల నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పశుశాఖ ఏడీ నాగలింగేశ్వరరెడ్డి

అనంతపురంలోని పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకొని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం నియోజకవర్గాల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు మంత్రి పయ్యావుల కేశవ్, ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మ, ఎస్పీ జగదీష్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం:



జాహ్నవి, ఏఈ, కళ్యాణదుర్గం



జనార్ధన్ నాయుడు, ఎస్‌ఐ, ఉరవకొండ



నాగమధు, ఎస్‌ఐ, కణేకల్లు



శివ, ఎస్‌ఐ, బెళుగుప్ప



శంకరయ్య, ఎస్‌ఏ, ఉరవకొండ



జయలక్ష్మి, స్టాఫ్‌నర్సు, పాల్తూరు



తులసి, స్టాఫ్ నర్స్, డి.హీరేహాళ్

రాధిక, వీఏఏ, ఉరవకొండ

జైనాబీ, డీఆర్‌డీఏ, విడపనకల్లు

రాజశేఖర్, వీఆర్వో, కుందుర్పి

కిరణ్, వీఆర్వో, బొమ్మనహాళ్



భవానీ, సర్వేయర్, కళ్యాణదుర్గం

సయ్యద్, సర్వేయర్, రాయదుర్గం

శివ, వీసర్వేయర్, ఉరవకొండ

భవ్యశ్రీ, పశుశాఖ అసిస్టెంట్, గుమ్మఘట్ట

పద్మజ, పశుశాఖ అసిస్టెంట్, కంబదూరు

ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం



సీతారాములకు విగ్రహాలకు మంగళహారతి ఇస్తున్న అర్చకులు



ప్రత్యేక అలంకరణలో నేమకల్లు ఆంజనేయస్వామి

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం బ్రహోత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీరామ పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. స్వామి ప్రత్యేక పుష్పాలంకరణలో అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం నుంచి ప్రధాన అర్చకులు అనిల్‌కుమార్‌చార్యులు ఆధ్వర్యంలో స్వామికి సుప్రభాతసేవ, పవిత్ర గంగా జలాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక బంగారు కిరీటధారణ, ప్రత్యేక పుష్పాలకరణ పూజలు చేశారు.